






# నవభూమి

## నల్లగొండ

అనుబంధం

12, అక్టోబర్ 2024, శనివారం పేజీలు:3

www.epaper.navabhoomi.in


# 5 వేల పాఠశాలలను మూసేసిన కేసీఆర్..

- సీఎం రేవంత్ ఘాటు వ్యాఖ్యలు
- కొందుర్గులో ఇన్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ శంకుస్థాపన
- ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన ఎమ్మెల్యే శంకర్, కలెక్టర్ శశాంక
- ఎమ్మెల్యేలు యాదయ్య, రామ్మోహన్ రెడ్డి, విద్యాశాఖ పిఎస్ వెంకటేశం

3



# లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలి



- షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్": సీఎంకు వినతి
- నియోజకవర్గానికి మెడికల్ కళాశాల ఇవ్వాలని విజ్ఞప్తి
- చటాన్ పల్లి ఆర్ఓబి పూర్తి చేయాలని సీఎంను కోరిన ఎమ్మెల్యే
- రోడ్డు విస్తరణ పనుల్లో బాధితులకు పరిహారంకింద 25 కోట్లు ఇవ్వాలి
- మా శంకర్,,శానా పెద్ద లిస్టు ఇచ్చాడు అది చదివి ఇస్తా.. సీఎం రేవంత్
- షాద్‌నగర్ ప్రాంతం, వీర్లపల్లి శంకర్ అంటే నాకు ఇష్టమన్న సీఎం

3






# లంబాడిలకు మంత్రి పదవి కోరుతూ చలో సిఎం ఇంటికి:గిరిజన నేతలు



**మిర్యాలగూడ–నవభూమి:**–మిర్యాలగూడ పట్టణంలో గిరిజన విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ధీరావత్ కోట్యానాయక్ ఆధ్వర్యంలో లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వాలని కోరుతూ ఈనెల 21న చలో రేవంత్ రెడ్డి ఇంటి ముందు నిరసన ధర్నా కార్యక్రమం వాల్ పోస్టర్లను శుక్రవారం మిర్యాలగూడలో విడుదల చేశారు.కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు లావూరి రవీందర్ నాయక్, గిరిజన విద్యార్థి సంఘం జిల్లా నాయకులు వాంకుడోత్ అఖిల్ నాయక్, ఇస్లావత్ అంజి నాయక్, మండల నాయకుడు లావూరి రామారావు నాయక్ పాల్గొన్నారు.

# దుర్గ భవాని అమ్మవారి చల్లని ఆశీస్సులు అందరిపై ఉండాలి

### కాంగ్రెస్ నాయకులు రాజేష్ ముదిరెడ్డి



**పెన్‌పహాడ్, అక్టోబర్ 11 నవభూమి:** దుర్గమ్మ తల్లి అనుగ్రహంతో ప్రజలంతా చల్లగా ఉండాలని.. సుఖ సంతోషాలతో అభివృద్ధిని సాధించాలని మిమ్ములను మీ కుటుంబాలను సుఖ సంతోషాలతో దీవించాలని కాంగ్రెస్ నాయకులు రాజేష్ ముదిరెడ్డి ఆకాంక్షించారు. పెన్ పహాడ్ మండలం సింగారెడ్డి పాలెం గ్రామంలో దేవీ శరన్నవరాత్రుల వేడుకలలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఖమ్మం పాటి నాగరాజు,పాల వెంకన్న, మాద నాగరాజుగౌడ్, చింతా రెడ్డి మధుసూదన్ రెడ్డి, భూక్య అనిల్, భూక్య నవీన్, భూక్య రవీందర్, పేర్ల గణేష్, బత్తిని గోపి గౌడ్, మాదా పవన్, మధు, శ్రీను, రవి, శ్రీనివాస్, రాము తదితరులు పాల్గొన్నారు.

# సమాచారహక్కు చట్టంపై అవగాహన కల్పించాలి:సమాచార హక్కు నేత అబ్దుల్ కలీమ్

**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 11:**సమాచార హక్కు చట్టం 2005 ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని చట్టం గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని సమాచార హక్కు వికాస సమితి మిర్యాలగూడ మండలం అధ్యక్షులు ఎండి.అబ్దుల్ కలీమ్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్, తహసీల్దార్, ఎంపిడిఓ, ఎంఏఓ కార్యాలయల్లో వినతి పత్రాలు అందజేసి మాట్లాడుతూ 12 అక్టోబర్, 2005న సమాచార హక్కు చట్టం ఆవిర్భవించిందని, ఈ నెల 14 నుంచి 19 వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాల ఆధ్వర్యంలో క్విజ్, వ్యాస రచన పోటీలు నిర్వహించి అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను కలీమ్ కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎండి సల్మాన్, కోశాధికారి భైరం కృష్ణ, ఉట్లపల్లి గ్రామ అధ్యక్షులు పిన్నం యాదగిరి పాల్గొన్నారు.

# ఫ్యామిలీ రెస్టారెంట్‌ని ప్రారంభించిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి తూముల భుజంగరావు



**పెన్ పహాడ్, అక్టోబర్ 11( నవ భూమి ):** పెన్ పహాడ్ మండలం, అనంతారం ఎక్స్ రోడ్డు వద్ద నూతన ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభోత్సవానికి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి తూముల భుజంగరావు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముల సురేష్ రావు ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి నూతన రెస్టారెంట్ ను ప్రారంభించారు. అనంతరం టి పి సి సి రాష్ట్ర కార్యదర్శి తూముల భుజంగరావు, మండల అధ్యక్షులు సురేష్ రావుని రెస్టారెంట్ నిర్వాహకులు శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అనంతారం గ్రామ శాఖ అధ్యక్షులు సైదిరెడ్డి, రెస్టారెంట్ నిర్వాహకులు ఒగ్గు కిరణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు ఒగ్గు వెంకన్న సర్పంచ్ షరీఫ్,రాజు,వెంకన్న, శ్యాంసుందర్,సైదులు,రాజు, నాగయ్య మాధవరావు మహేష్ టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పేర్ల లింగయ్య బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు బింగి నగేష్ జనార్ధన చారి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మొండి కత్తి లింగయ్య మున్న వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాలలో క్రీడలు స్నేహానికి, ఐక్యతకు దోహదం

### రామాలయ కమిటీ చైర్మన్ సాతునూరి వెంకటేశ్వర్లు





**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 11**:గ్రామస్థాయి క్రీడలు ఐక్యతకు దోహదపడతాయని ప్రముఖ రైస్ మిల్లర్, చిల్లాపురం రామాలయ కమిటీ చైర్మన్ సాతునూరి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ మండలంలోని చిల్లాపురం గ్రామంలో రెండు రోజుల పాటు నిర్వహించనున్న క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ సహజంగా ఆటగాళ్లలో కలుపుగోలుతనం అధికంగా ఉంటుందని ఈ అంశం గ్రామ అభివృద్ధికి ఎంతో ఉపకరిస్తుందని ఆయన అన్నారు. శుక్ర, శనివారం పాల్గొనే క్రీడాకారులను ఆయన అభినందించారు.

క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఏదైనా స్నేహపూర్వకంగా స్వీకరించాలన్నారు. క్రీడలకు మోదల చిన్న మల్లయ్య, మల్లికంటి గోవింద్ , జానుపాటి కృష్ణంరాజు, మోదల శేఖర్ ల సహకారంతో నిర్వహిస్తున్న క్రీడలను విజయవంతం చేయాలని కోరారు.

కార్యక్రమంలో మాజీ సర్పంచులు మల్లికంటి రేణుబాబు, కంచనపల్లి శ్రీనివాస్, సజ్జల నర్సిరెడ్డి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు అనుముల శ్రీనివాస్ నాయకులు బొడ్డుపల్లి లక్ష్మీనారాయణ, అనుముల స్వరూప్, జానపాటి కరుణాకర్, గంగరాజు, బండ రవి, కొల్లి స్వరూప్ రెడ్డి పాల్గొన్నారు.

# యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన

### ప్రజా ప్రభుత్వంలో బడుగు బలహీన వర్గాలకు అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలతో విద్యాబోధన.



**తిరుమలగిరి ,నవభూమి, అక్టోబర్ 11, సూర్యాపేట జిల్లా:**తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి శ్రీ బట్టి విక్రమార్క సహకారంతో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అధ్యక్షతనశుక్రవారం తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరి మండలం తొండ గ్రామం లో యంగ్ ఇండియా ఇంటిగ్రెటెడ్ రెసిడెన్సియల్ స్కూల్ నిర్మాణ పనులకు ముఖ్య అతిధిగా తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య , భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి ,టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ,ఫైనాన్స్ కమిషన్ మెంబర్ సంకేపల్లి సుధీర్ రెడ్డి తో కలసి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ మాట్లాడుతూలి తుంగతుర్తి నియోజకవర్గం లో తిరుమలగిరి మండలం తొండ రెవిన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 98 లో 18.33 ఎకరాలలో సుమారుగా 300 కోట్ల రూపాయలతో ఇంటిగ్రెటెడ్ పాఠశాల నిర్మాణం చేపట్టాపోతున్నామని ఈ నిర్మాణం రోడ్లు భవనాల శాఖ వారి ఆధ్వర్యంలో జరుగుతుందని తెలిపారు. కుల మత బేధాలు లేకుండా అందరికీ ఒకే చోట నాలుగో తరగతి నుండి ఇంటర్ వరకు ఈ పాఠశాలలో 2560 మంది విద్యార్థులు, 120 మంది ఉపాధ్యాయులు విద్యాభోదన చేస్తారని తెలిపారు.త్వరలో తుంగతుర్తి మండలం వెలుగుపల్లి లో ఇండస్ట్రీయల్ పార్కు ఏర్పాటు చేసి మన యువత అమెరికా వెళ్ళటం కాదు అమెరికా కంపెనీలే తుంగతుర్తికి తీసుకవచ్చి 4000 మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తానని అన్నారు.

తిరుమలగిరి లో గత 30 సంవత్సరాలుగా వెంటాడుతున్న జూనియర్ కాలేజీ సమస్య ను తీర్చి కాలేజీని మంజూరు చేయనైనదని , మోత్కుర్ జూనియర్ కాలేజీ కి హాస్టల్ వసతి కల్పించనానని త్వరలో బస్ డిపో మంజూరు చేపిస్తానని , 5 చెక్ డ్యామ్ లు నిర్మించి రైతులు రెండు పంటలు సాగు చేసేలాగా చూసానని , తిరుమలగిరి హాస్పిటల్ లో మెరుగైన వైద్యం అందేలా కృషి చేస్తానని, బునాది కాల్వ కి ఎల్లంపల్లి నుండి నీరు తీసుకొచ్చానని ఇలా విద్య, వైద్య, నీటి పారుదల శాఖలకి సంబందించిన ఒక్కొక్క సమస్య ని పరిష్కరిస్తూ నియోజవర్గాన్ని అభివృద్ధి చేసుకుంటూ ప్రజల రుణాన్ని తీర్చుకుంటానని అన్నారు.నా జీవితంలో ఎన్నటికీ మర్చిపోలేనిది నియోజకవర్గ ప్రజలేనని ఒక్క సామాన్యుడిని అసెంబ్లీ కి పంపారని తెలిపారు.త్వరలో నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇల్లులు నిర్మించాపోతున్నామని,రోడ్లు లేని మారుమూల తండలకు రోడ్లు వేపించినానని అలాగే ఎస్ ఆర్ ఎస్ పి కాలువకి 27 కిలోమీటర్లు లైనింగ్ కొరకు 650 కోట్లు మంజూరు చేపించినాని తెలిపారు. నియోజకవర్గం లో 405 కోట్ల రూపాయల రైతు రుణమాఫీ చేయటం జరిగిందని తమ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని అన్నారు.

# దామరచర్ల నాగులచెరువు సర్వే ఈ నెల 14న నిర్వహించాలి

### ఆయా శాఖలకు సబ్ కలెక్టర్ అమిత్ ఆదేశం

**మిర్యాలగూడ నవభూమి అక్టోబర్ 11:–** మిర్యాలగూడ డివిజన్ దామరచర్ల మండలం నాగులచెరువు సర్వేను 3 శాఖల అధికారులు సంయుక్తంగా ఈ నెల 14న ఉదయం 8 గంటలకు నిర్వహించాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ అమిత్ రెవిన్యూ. నీటిపారుదల, ల్యాండ్ సర్వే అధికారులను ఈ నెల 10న ఆదేశించారు. దామరచర్లకు చెందిన దీరావత్ శ్రీను లోకాయుక్తకు చెరువు గురించి ఫిర్యాదు చేయడంతో జిల్లా కలెక్టర్ ఈ మేరకు ఆదేశించడంతో సబ్ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఫిర్యాదు దారుడి సమక్షంలో నీటిపారుదల శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మిర్యాలగూడ, దామరచర్ల తహసీల్దార్, అసిస్టెంట్ డైరెక్టర్ సర్వే ల్యాండ్ రికార్డ్స్ నల్లగొండ సంయుక్తంగా సర్వే నిర్వహించాలని అదే రోజు సాయంత్రం జిల్లా కలెక్టర్ కు నివేదించాలని ఆదేశాల్లో పేర్కొన్నారు. ఈ నెల 18న లోకాయుక్తకు సర్వే వివరాలు, నివేదిక సమర్పించాల్సి ఉంటుందని అందుకు తగిన విధంగా సర్వే నిర్వహించాలని, వాస్తవ విస్తీర్ణం సర్వేలో నివేదించాలని కోరారు.

# చికిత్స పొందుతూ కుడికాల వెంకటేష్ మృతి



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి అక్టోబర్ 11:**చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన సంఘటన పురపాలక కేంద్రంలో ఈనెల 9 న బుధవారం చోటుచేసుకుంది. పురపాలక కేంద్రంలోని 13వ వార్డుకు చెందిన కుడికాల వెంకటేష్ 9వ తేదీ సాయంత్రం పని నిమిత్తం తన స్కూటీ తీసుకొని భువనగిరికి వెళ్లి తిరిగి వస్తున్న ముక్తాపూర్ సమీపంలోని రైస్ మిల్ వద్ద హఠాత్తుగా గేదె అడ్డురాగా గేదను తప్పించి పోయే క్రమంలో వెంకటేష్ స్కూటీ మీద నుండి ఒక్కసారిగా రోడ్డు మీద పడడంతో తల వెనుకకు బలమైన గాయాలు కావడంతో హుటా హుటిన హైదరాబాద్కు చికిత్స నిమిత్తం తరలించగా ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మరణించాడు. బాధత కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై భాస్కర్ రెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే అండ



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి అక్టోబర్ 11:**నియోజకవర్గంలోని బాధిత కుటుంబ సభ్యులకు భువనగిరి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి తన వంతు భరోసా కల్పిస్తాడని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్. డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు సామ మధుసూదన్ రెడ్డి అన్నారు.మండలంలోని జిబ్లక్ పల్లి గ్రామానికి చెందిన చిన లచ్చి ప్రశాంత్ ఇటీవల భువనగిరి బీసీ గురుకుల పాఠశాలలో కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురై చికిత్స పొందుతూ మరణించిన నేపథ్యంలో. ఆరోజు కుటుంబానికి ఇచ్చిన మాట ప్రకారం నాలుగు లక్షల రూపాయల తో పాటు ప్రైవేట్ సెక్టార్లు ఉద్యోగం కల్పిస్తాడని హామీ ఇచ్చిన నేపథ్యంలో శుక్రవారం బాయ్తు కుటుంబ సభ్యులకు అట్టి నగదును మండల నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవిలో ఉన్న లేకున్నా అనిల్ కుమార్ రెడ్డి భావిత కుటుంబాలను ఆదుకోవడంలో ఎల్లప్పుడూ ముందుగా ఉంటాడని వారు తెలిపారు. ఆరోజు జరిగిన సంఘటన నేపథ్యంలో బాధిత కుటుంబానికి అండగా నిలవడమే తన లక్ష్యంగా భరోసానంది నేడు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న వ్యక్తి అనిల్ కుమార్ రెడ్డిని వారు తెలిపారు. కుటుంబంలో ఒకరికి ప్రైవేట్ సెక్టర్ లో త్వరలోనే ఉద్యోగం కల్పిస్తారని వారు తెలిపారు

# మొల్కపట్నంలో డబుల్ బెడ్ ఇళ్లపట్టాలు అందజేసిన ఎమ్మెల్యే బిఎల్ఆర్, సబ్ కలెక్టర్ అమిత్

## ప్రజా పాలనకు ఇక్కడినుంచే పునాదులు పడ్డాయి.. బిఎల్ఆర్



**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 11:-** వేములపల్లి మండలం మోల్కపట్నం గ్రామంలో అర్హులైన నిరుపేద కుటుంబాలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను మరమత్తులు చేయించి సబ్ కలెక్టర్ ఎం.నారాయణ అమిత్,మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఇంటి పట్టాలను శుక్రవారం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం అలసత్వంతో పేద ప్రజల సంక్షేమం పట్ల నిర్లక్ష్యం వహించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే ప్రజల ప్రభుత్వమనడానికి నిదర్శనంగా నేడు మోల్కపట్నం గ్రామంలో సుమారు 18 మంది పేదలకు పట్టాలు ఇవ్వడంతో ప్రజా పాలనకు పునాదులు పడ్డాయని ఆయన అన్నారు.ప్రజా పాలనలో ప్రతీ పేద మధ్యతరగతి కుటుంబాలకు సంక్షేమం అందుతుందని అన్నారు. కార్యక్రమంలో హౌజింగ్ కార్పొరేషన్ జిల్లా అధికారి రాజ్ కుమార్, వేములపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మాలి కాంతారెడ్డి, టిడిపి నాయకులు జడ రాములు యాదవ్, మాజీ ఎంపీటీసీ రీముడాల పరశురాములు, మాజి వైస్ ఎంపిపి పాదురి గోవర్ధన, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# మహిసాసురమర్థిని అవతారంలో అమ్మవారు



**మిర్యాలగూడ అక్టోబర్ 11నవభూమి:-** మిర్యాల గూడ మండలం యాద్గారుపల్లి గ్రామంలో శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో శ్రీ కనకదుర్గ అమ్మవారు మహిషాసురమర్దిని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చిందని శుక్రవారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ కర్త బంటు వెంకటేశ్వర్లు మాజీ మార్కెట్ చైర్మన్ చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ జొన్నలగడ్డ శ్రీనివాస్ రెడ్డి డాక్టర్ కన్నెకంటి ఉపేందర్ మాట్లాడుతూ గత 24 సంవత్సరాల క్రితం శ్రీ కనకదుర్గ అమ్మవారి గుడి నిర్మాణం చేసుకొని శ్రీ కనకదుర్గ అమ్మవారిని ప్రతిష్ట చేసుకుని ఆనాటి నుండి నేటి వరకు భక్తి శ్రద్దలతో గ్రామ పెద్దలు, ప్రజలు శ్రీ కనకదుర్గ అమ్మవారిని దర్శనం చేసుకున్నారు శ్రీ కనకదుర్గమ్మ అమ్మ వారు భక్తులు కోరిన కోరికలు తీర్చే తల్లిగా దర్శనమి స్తూ వస్తున్నదని వారన్నారు. 2025సంవత్సరంలో శ్రీ కనకదుర్గ అమ్మవారి ప్రతిష్ట చేసి 25 సంవత్సరాలు నిండుతున్న సందర్భంలో గ్రామ పెద్దలు గ్రామ ప్రజల సహాయ సహకారాలతో సిల్వర్ జూబ్లీ జరుపుకోవాలన్నారు. వచ్చే సంవత్సరంలో మహా కుంభాభిషేకం చండీయాగం పెద్ద ఎత్తున కార్యక్రమాలు ఉంటాయని వారన్నారు. గ్రామ ప్రజలకు పరిసర ప్రాంతాల ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో చింతరెడ్డి శ్రీనివాస్రెడ్డి దంపతులను ఆలయ నిర్మాణ కర్త బంటు వెంకటేశ్వర్లు ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో గుడి అర్చకులు నాగేంద్రశర్మ, సునిత, పద్మ, శివ, గడ్డం కోటేశ్వరరావు, కన్నె కంటి రాజేశ్వరి, గీతా, అమిత్, రాహుల్, కన్నేకంటి లలిత, దివ్య, ఈశ్వరమ్మ, సరిత, బంటు దేవివరప్రసాద్, శివ, మోహన్, సుజాత, వెంకటమ్మ, రాంబాబు పాల్గొన్నారు

# పిడుగుపడి మరణించిన హనిమికి నివాళులర్పించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్





**మిర్యాలగూడ నవభూమి అక్టోబర్ 11:-** దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామానికి చెందిన రైతు కూలీ మాలోతు హనిమి పిడుగు పాటుకు గురై మరణించడంతో శుక్రవారం పార్థివ దేహానికి పూలమాలలు వేసి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ నివాళు లర్పించారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.
అలాగే అధికారులతో మాట్లాడి వారికి ఆర్థిక సహాయం అందేలా చేస్తామని హామీ ఇచ్చారు. తహసీల్దార్ కు ఫోన్ చేసి బాధిత కుటుంబానికి వెంటనే నష్ట పరిహారం అందేలా చేయాలని ఆదేశించారు. అనంతరం పిడుగు పాటుకు గాయపడిన పలువురు రైతులను కలిసి మాట్లాడి వారికి ధైర్యమిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు..

# 5 వేల పాఠశాలలను మూసేసిన కేసీఆర్..

**షాద్నగర్ నవభూమి ప్రతినిధి :** బీఆర్ఎస్ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా 5 వేలకుపైగా పాఠశాలలను మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మూసేయించారని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. షాద్నగర్ నియోజక వర్గం కొందుర్గులో శుక్రవారం రేవంత్ పర్యటించి పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కొందుర్గులో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. “దసరా నాలుగు కోట్ల ప్రజలకు సుఖ శాంతులు ఇవ్వాలని కోరుకుంటున్న. ప్రభుత్వం ఏర్పడిన రోజునే వాగ్దానం చేశాం. రాష్ట్రాన్ని విద్యా, వైద్య రంగాల్లో అగ్రగామిగా నిలబెట్టేందుకు కృషి చేస్తామని చెప్పాం. బీఆర్ఎస్ సర్కార్ 5 వేల పాఠశాలలను మూసివేసి.. అణగారిన వర్గాలకు విద్యకు దూరం చేసింది. అందు కే ప్రతి పేదవాడికి నాణ్యమైన విద్యను అందించాలని అనుకున్నాం.అందుకే విద్యా శాఖలో సంపూర్ణంగా మార్పులు చేశాం. కోరుకున్న విధంగా బదిలీలు జరిపాం.

# మిర్యాలగూడ కోర్టుల్లో ఎజిపిలుగా వెంకట్ రెడ్డి, శ్రీధర్ గౌడ్





**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 11:-** మిర్యాల గూడ పట్టణం సీనియర్ సివిల్ కోర్టు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టుల్లో అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్లుగా స్థానిక న్యాయవాదులు జి.వెంకట్ రెడ్డి, ఎం. శ్రీధర్ గౌడ్లను నియమిస్తూ రాష్ట్ర న్యాయ, చట్ట, శాసనసభ వ్యవహారాల రాష్ట్ర కార్యదర్శి ఆర్.తిరుపతి జిఓ ఆర్టీలను ఈ నెల 9న జారీ చేశారు. బాధ్యతలు చేపట్టిన నాటి నుండి కాలపరిమితి ఉంటుందని ఆదేశాల్లో పేర్కొన్నారు. ఆయా కోర్టులకు సంబంధించి భూ సేకరణయేతర ప్రభుత్వ సివిల్ కేసులను వెంకట్ రెడ్డి, భూసేకరణ కేసులను శ్రీధర్ గౌడ్ 3 సంవత్సరాల వరకు వాదిస్తారని పేర్కొన్నారు. ఎంఎ, ఎల్ఎల్ ఎం చేసిన వెంకట్ రెడ్డి 2002లో మిర్యాలగూడ బార్ అసోసియేషన్ లో న్యాయవాదిగా నమోదు చేసుకుని స్థానిక కోర్టుల్లో ప్రాక్టీసు ప్రారంభించారు. అదేవిధంగా శ్రీధర్ గౌడ్ రెండో సారి ఎజిపిగా నియమితులయ్యారు. వారి నియామకం పట్ల పలువురు న్యాయవాదులు హర్షం ప్రకటించారు.

# లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలి

**(),1వపేజీతరువాయి)**కార్యక్రమానికి పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్ర వెంకటేష్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక తదితర స్థానిక నేతలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ఎమ్మెల్యే శంకర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వరాలు అడిగారు. నియోజక వర్గానికి ఒక మెడికల్ కళాశాల ఇవ్వాలని, చటాన్ పల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పెండింగ్లో ఉందని, లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టు నిర్మాణాన్ని గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో దానిని కడితే తాగు సాగునీరుకు ఈ నియోజకవర్గానికి ఎలాంటి ఇబ్బంది ఉండదని ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు. అదేవిధంగా అనేక కుగ్రామాలకు తండాలకు లింకు రోడ్లు లేవని వాటికి సరైన నిధులను కేటాయించాలని కోరారు. పట్టణంలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులకు సంబంధించి భవన యజమానులకు 25 కోట్ల రూపాయలు కేటాయించాలని
ముఖ్యమంత్రికి విన్నవించారు. ఎమ్మెల్యే శంకర్ ఇచ్చిన విజ్ఞాపన పత్రాన్ని చూసి ముఖ్యమంత్రి వేదికపై నవ్వుకుంటూ మాశంకర్ షానా పెద్ద లిస్టు ఇచ్చాడు దీనిని ఇంటికెళ్లి చదివి ఇందులో ఏమేమి ఇవ్వాలో మళ్లీ చెబుతాను అంటూ రేవంత్ రెడ్డి చమత్కరించారు. షాద్ నగర్ ప్రాంతమైనా, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అయినా తనకు చాలా ఇష్టమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా సభలో ప్రకటించారు. అందుకే ఈ దసరా కోసం మీ ప్రాంతానికి వచ్చి ఇంటిగ్రేటెడ్ స్కూల్ కు శంకుస్థాపన చేస్తున్నారని